ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
మంగళవారం 9 జూలై 2024

నామినేటెడ్ పంచాయితీ

గతంలో ప్రకటించిన పదవులకు గ్రీన్‌సిగ్నల్

- ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఆరుగురికి అవకాశం
- పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రోజే ప్రకటన.. ఇన్నాళ్లకు ఉత్తర్వులు జారీ
- లోక్‌సభ టికెట్ త్యాగం చేసిన, ఇతర కీలక నేతలకు దక్కని పోస్టులు
- రెండో విడతలో పదవుల ప్రకటనపై కాంగ్రెస్ నేతల్లో ఉత్కంఠ
- రాష్ట్ర స్థాయి తరువాత 'జిల్లా పదవుల' ప్రకటన



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కాంగ్రెస్‌లో పదవుల కోలాహలం నెలకొంది. మార్చి 16వ తేదీన ప్రకటించిన నామినేటెడ్ పదవులకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రత్యేకంగా జీవోలను విడుదల చేయటంతో నామినేటెడ్ పదవులు పొందిన నేతలు, వారి అనుచరుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇక లాంఛనంగా పదవీబాధ్యతలు స్వీకరించేందుకు చకచకా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌లో నామినేటెడ్ పదవులపై కీలక నేతలు ఆశలు పెట్టుకున్నారు. తొలివిడతలో ఆరుగురికి నామినేటెడ్ బెర్త్‌లు ఖరారవడంతో ఇక రెండో విడత నామినేటెడ్ పోస్టులపై ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన నేతలతో పాటు కీలక నేతలు తమకు కూడా నామినేటెడ్ పదవులు వస్తాయనే ఆశతో ఉన్నారు. రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్టుల భర్తీ తరువాత జిల్లా స్థాయి పదవులపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ జరుగుతుంది.

ఆ ఆరుగురు ఎంపికకు గ్రీన్‌సిగ్నల్

రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పదేళ్ల తరువాత రాష్ట్రంలో అధికారంలోకి రావటంతో అనేక మంది సీనియర్ నేతలతో పాటు గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సామాజిక, ఇతర సమీకరణల నేపథ్యంలో టికెట్ రాని నేతలకు నామినేటెడ్ పదవులతో అధికారం అప్పగించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేసింది. పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన రోజునే మార్చి 16న రాష్ట్ర వ్యాప్తంగా 37మందికి నామినేటెడ్ పోస్టులను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఆరుగురికి చోటు దక్కింది. అయితే ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్రస్థాయిలో చైర్మన్ పదవులు దక్కించుకున్న నేతలకు కుర్చీలో కూర్చునే అవకాశం లేకుండా పోయింది. ఆ తరువాత జూన్ 6వ తేదీన ఎన్నికల కోడ్ పూర్తయినప్పటికీ నామినేటెడ్ పోస్టులపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాకపోవటంతో తమ పోస్టులు ఉన్నట్టా.. లేనట్టా అనే డైలమాలో పడిపోయారు. ఎట్టకేలకు గతంలో ప్రకటించిన వారికే నామినేటెడ్ పదవులని కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో పాటు పాత తేదీల్లోనే నామినేట్ అయిన వారికి సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పదవులు పొందిన నేతలు, వారి అనుచరుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ఎవరెవరికి ఏ పదవులంటే..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత కీలక పదవిగా భావించే కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా) చైర్మన్ పదవి ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఇనుగాల వెంకట్రామిరెడ్డికి దక్కింది. అలాగే సీనియర్ నేత జంగా రాఘవరెడ్డికి ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్, గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ పదవి, మరో సీనియర్ నేత, ఉద్యమకారుడు రియాజ్‌కు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కింది. అలాగే మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఆశించిన సీనియర్ నేత బెల్లయ్య నాయక్‌కు గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ట్రైకా) చైర్మన్ పదవి దక్కింది. అలాగే ములుగు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవి, భూపాలపల్లి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డికి స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది. ఈ ఆరుగురికి పదవులను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడటంతో పదవీబాధ్యతలు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కుడా చైర్మన్‌గా నియమించిన ఇనుగాల వెంకట్రామిరెడ్డి సోమవారం సాయంత్రమే పదవీబాధ్యతలను స్వీకరించారు. దీంతో నామినేటెడ్ పదవులు పొందినే నేతల అనుచరుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

రెండో విడతపైనే కీలక నేతల ఆశలు

నామినేటెడ్ పదవులపై పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆశలు పెంచుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రకటించిన జాబితాను యథావిధిగా ప్రభుత్వం ప్రకటించింది. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో అనేక మంది అనేక విధాలుగా త్యాగాలు చేయాల్సి వచ్చింది. వారిలో ప్రధానంగా సీనియర్ నేతలు దొమ్మాటి సాంబయ్య, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, శనిగరపు ఇందిర ఉన్నారు. ఈ ముగ్గురు నేతలకు కీలక పదవులు ఇవ్వాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మెజార్టీ ఎమ్మెల్యేలు అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకవస్తున్నారు. వీరితో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్‌లను త్యాగం చేసిన మాజీ మావోయిస్టు నేత గాజర్ల ఐతా అలియాస్ అశోక్, నమిండ్ల శ్రీనివాస్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తదితరులున్నారు. వీరికి కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం కలిగించేందుకు నామినేటెడ్ పదవులను ఇవ్వాలనే డిమాండ్ ఉంది. అలాగే పార్టీలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నేతలుగా ఉన్న పరకాలకు చెందిన మార్క విజయ్‌కుమార్, కె.రవళి, మీసాల ప్రకాష్, ములుగుకు చెందిన గొల్లపల్లి రాజేందర్‌తో పాటు సుమారు డజను మందికి పైగా కీలక నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలనే ఒత్తిడి అధిష్ఠానంపై ఉంది. వీరితో పాటు గత ఎన్నికల్లో జనగామ నుంచి పోటీ చేసిన ఓటమిపాలైన కొమ్మూరు ప్రతాప్‌రెడ్డి, పాలకుర్తికి చెందిన కీలక నేత ఝాన్సీరెడ్డిలకు ప్రొటోకాల్ కోసం నామినేటెడ్ పదవి ఇవ్వాలనే డిమాండ్ ఉంది. అయితే ఇప్పటికే 35మందికి రాష్ట్రస్థాయిలో వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవులను భర్తీ చేయగా, ఇంకా సుమారు 30కి పైగా రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ప్రస్తుతం ప్రకటించినవి కూడా పార్లమెంట్ ఎన్నికలకు ముందు జాబితానే కావటంతో రెండోవిడత నామినేటెడ్ పదవులను కూడా ఒకటిరెండు వారాల్లో భర్తీ చేస్తారనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆశావాహులు నామినేటెడ్ పదవుల కోసం అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో రెండో విడత పదవుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పదవులు ఎవరిని వరిస్తాయోననేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ప్రభుత్వం రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల భర్తీ పైనే దృష్టి పెట్టగా.. త్వరలోనే జిల్లా స్థాయి పదవులను భర్తీ చేసేందుకు కసరత్తు చేయనుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలు తమ పరిధిలోని మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల చైర్మన్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నారు. వీటితో పాటు జిల్లా స్థాయిలో గ్రంథాలయ చైర్మన్, రైతు సమన్వయ సమితి కమిటీ చైర్మన్ తదితర పోస్టులను కూడా భర్తీ చేసేందుకు ఎమ్మెల్యేలు ప్రతిపాదనలు చేస్తున్నారు. దీంతో ఈ నెలఖారులోపు జిల్లా స్థాయిలో కూడా నామినేటెడ్ పదవులను పూర్తిగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మొత్తానికి పదేళ్ల తరువాత కాంగ్రెస్ శ్రేణుల్లో పదవుల పండుగ వాతావరణం కనిపిస్తోంది.

కుడా చైర్మెన్ ఇనుగాలను సత్కరిస్తున్న ఎమ్మెల్యేలు రేవూరి, నాయిని, సుధారాణి, కమిషనర్

నగర అభివృద్ధే నా ధ్యేయం

- 'కుడా' చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి
- బాధ్యతల స్వీకరణ
- శుభాకాంక్షలు తెలిపిన నేతలు, అధికారులు

వివరాలు 7లో..

కుల్లా క్రమం అలంకారంలో అమ్మవారు

కుల్లా నిత్యక్లిన్నా అలంకారంలో భద్రకాళి

మూడో రోజుకు శాకంబరీ ఉత్సవాలు

వరంగల్ కల్చరల్, జూలై 8: భద్రకాళి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారానికి వేడుకలు మూడో రోజుకు చేరాయి. సోమవారం అమ్మవారి దశ మహా విద్యలోని కాళీ క్రమాన్ని అనుసరించి కుల్లా, సాయంత్రం శోడశి క్రమాన్ని అనుసరించి నిత్యక్లిన్నా అలంకారంలో భద్రకాళి అమ్మవారిని అలంకరించారు. ప్రధానార్చకులు భద్రకాళి శేషు మాట్లాడుతూ భూమిని ఉద్ధరించింది అమ్మవారు కాబట్టి కుల్లాగా పిలుస్తారన్నారు. రాక్షసుల భారినుంచి వరహమూర్తి రూపంలో నారాయణుడు భూమిని తన కోరలపై పెట్టుకొని రాక్షస సంహారం చేసి భూమండలాన్ని కాపాడినట్టు వెల్లడించారు. నారాయణమూర్తిలోని ఆ వరాహ శక్తియే కుల్లా మాతగా ఉద్ధరించినట్టు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి దర్శనార్థ తరలి వచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో శేషు భారతి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కాగా, అమ్మవారిని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి దంపతులు దర్శించుకోగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఈవో అమ్మవారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను అందించారు. అలాగే వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే కడియం కావ్య, శ్రీహరి

దేవేందర్(ఫైల్)

భూ తగాదాలో.. మాజీ సర్పంచ్ దారుణ హత్య!

- ఇంట్లో నిద్రిస్తుండగా పెద్ద సుత్తెతో దాడి చేసి ఘాతుకం
- పరారీలో నిందితులు
- బురాహన్‌పల్లిలో ఘటన

7

PUBLIC NOTICE

That General Public are hereby informed that my clients **P. VARUN, S/o P. SATYANARAYANA,** R/o Hanumakonda and others, are intending to purchase the property, whose description is mentioned in the schedule below, from **THOUDISETTY VENKATESHWAR RAO,** S/o. T. SUDHARSHAN RAO, R/o. Hunter Road, Hanumakonda. General Public are hereby informed that if any person has any right or interest or claim over the schedule property or has any objection for the purchase schedule property by my clients or any charge or mortgage or lien is created over the schedule property or any dispute is pending or disposed off in any Court of Law, they are hereby called upon to contact the undersigned Advocate with authenticated-documentary proof of their claim if any within 7 days of this public notice. If no claims or objections are received within the above said period, my clients shall proceed to enter into Agreement of Sale for the purchaser of the schedule property, presuming that except above vendor, no other person has any right or title or claim or interest over the schedule property and that the schedule property is free from all charges, liens, mortgages and disputes.

SCHEDULE OF THE PROPERTY

All the shed with open land admeasuring 1,200 Sq.Yards in Sy.No.49/B of Mattewada Revenue Village, Warangal Mandal and District and within the limits of Greater Warangal Municipal Corporation and within the following boundaries:- **EAST :** Aishwarya Gardens, **WEST :** Land of Martha Ramesh, **NORTH :** Agriculture Land belongs to Agriculture Department, **SOUTH :** 100 Feet R & B Road.

Sd/- A. MADAN MOHAN RAO
Advocate
H.No. 1-7-1194, Advocates' Colony, Hanamkonda, Warangal, Cell : 9848220562

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజావాణి వినతులు పరిష్కరించాలి: కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, జూలై 8: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సత్య శారదాదేవి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 118 వినతులు అందగా ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 76, పౌర సరఫరాల శాఖ 5, మహానగర పాలక సంస్థ 5, విద్యా శాఖ 3, డీఆర్‌డీవే 3, వైద్య ఆరోగ్యశాఖ 1, వివిధ శాఖలకు చెందినవి 25 వినతులు అందినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

మంచోజు రాజేశ్వరి, ఇల్లంద, వర్ధన్నపేట

అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేయడమే కాకుండా తమ వ్యవసాయ భూమిలోకి వెళ్లకుండా అక్రమంగా ఫెన్సింగ్ వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి. భూమి ఆక్రమించుకుని మమ్మల్నే బెదిరిస్తున్నారు. ఫెన్సింగ్ తొలగించి న్యాయం చేయాలి.

బర్రెల లోన్ ఇప్పించి ఆదుకోవాలి

వల్లందాస్ ఏలియా, వడ్లకొండ, పర్వతగిరి

ఎస్సీ కార్పొరేషన్ నుంచి బర్ల లోన్ కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం మంజూరు చేసింది. యూనిట్ విలువ రూ. 2 లక్షలు ఉండగా, ప్రభుత్వ సబ్సిడీ రూ. 1.40 లక్షలు, ఇందులో మిగతా రూ. 60 వేలు బ్యాంకులో ముందస్తుగా డిపాజిట్ చేస్తేనే లోన్ ఇస్తానని మేనేజర్ అంటున్నారు. నిరుపేద కులానికి చెందిన మేము ఒకేసారి అంత డబ్బు చెల్లించాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. బర్ల లోన్ ఇప్పించి ఆదుకోవాలి.

ఎంజీఎంలో మౌలిక వసతులు కల్పిస్తాం

● టీజీ ఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ సహదేవ్ ● అధికారులతో సమావేశం

వరంగల్ మెడికల్, జూలై 8 : ఎంజీఎం ఆస్పత్రిలో అవసరమైన మందులు, సర్జికల్స్, వైద్య పరికరాలను సమకూర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.హేమంత్ సహదేవ్‌రావు అన్నారు. సోమవారం ఎంజీఎం కాన్ఫరెన్స్ హాలులో ఎంజీఎంకు అవసరమైన మందులు, మెడికల్ ఎక్విప్‌మెంట్, మౌలిక సదుపాయాల కల్పనపై నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి టీజీ ఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ హాజరయ్యారు. ఎంజీఎంలోని వివిధ విభాగాల ప్రొఫెసర్లు, సూపరింటెండెంట్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్, టీజీఎంఎస్ఐడీసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ ఈ సందర్భంగా ఎంజీఎం ఆస్పత్రికి కావాల్సిన మెడికల్ ఎక్విప్‌మెంట్, మందులు, ల్యాబ్ కెమికల్స్, రియేజెంట్స్ కొరత లేకుండా సకాలంలో పంపిణీ చేయాలని కోరారు. ప్రత్యేకంగా బయో మెడికల్ ఇంజనీరును ఎంజీఎంలో నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత రెండు వార్షిక సంవత్సరాల్లో ఎంజీఎం వినియోగించిన ఔషధాలు, సర్జికల్స్ ఆధారంగా భవిష్యత్‌లో ఇండెంట్లు సరఫరా చేస్తానని తెలిపారు. వివిధ విభాగాల శాఖాధిపతులు వారికి కావాల్సిన ఎక్విప్‌మెంట్స్, మందుల సరఫరా చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కౌటిల్య మాట్లాడుతూ.. అవసరమైన ఇండెంట్లను వైద్య, విద్య సంచాలకుల ద్వారా పంపించాలన్నారు. సకాలంలో వాటిని పంపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చీఫ్ ఇంజనీర్ దేవేంద్ర కుమార్, డాక్టర్ రాంకుమార్‌రెడ్డి, ఆర్ఎంవోలు డాక్టర్ మురళీ, డాక్టర్ ప్రసాద్, ఎగ్జిక్యూటీ ఇంజనీర్ ప్రసాద్, డిప్యూటీ ఈఈ రాజశేఖర్, సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఇన్‌చార్జి ఫార్మసిస్టు ఉప్పల భాస్కర్‌రావు, ఫార్మసీ సూపర్ వైజర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హేమంత్ సహదేవ్

విధులకు గైర్హాజరైన వైద్యులకు మెమోలు

వరంగల్ మెడికల్, జూలై 8 : విధులకు గైర్హాజరైన 10 మంది వైద్యులతోపాటు వైద్య సిబ్బందికి కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మెమోలు, షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 6న కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి ఎంజీఎం ఆస్పత్రి లో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా వైద్యులు, వైద్య సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. వారందరి వివరాలు అదే రోజు సమీక్షా సమావేశంలో హాజరు రిజిస్టర్లు, బయో మెట్రిక్ హాజరును ఆర్డీవో కృష్ణవేణితో పరిశీలింపజేశారు. విధుల్లో ఉన్నవారికి హాజరు రిజిస్టర్లలో ఉన్న దానికి పొంతన లేకపోవడాన్ని గుర్తించారు.

ఒక పిల్లల వైద్యుడు జూలై నెల మొత్తం ముందుగానే హాజరు వేసుకోవడాన్ని గుర్తించి అతడిని సస్పెండ్ చేయాల ని డీఎంఈకి సిఫారసు చేశారు. ఈ మేరకు గైర్హాజరైన పది మంది వైద్యులకు సోమవారం ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మెమోలు జారీ చేశారు. అలాగే బయో మెట్రిక్ హాజరు వేసి విధుల్లో లేని 79 మంది వైద్య సిబ్బంది తోపాటు, ఆలస్యంగా వచ్చిన 63 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లో సమాధానం ఇవ్వా లని అందులో పేర్కొన్నారు.

వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి

వరంగల్ కలెక్టరేట్, జూలై 8: వన మహోత్సవంలో భాగంగా నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ సత్య శారదాదేవి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అటవీశాఖ అధికారి అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి వనమహోత్సవంలో నాటే మొక్కల పురోగతిపై శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విరివిగా మొక్కలు నాటాలని, దీన్ని ప్రాధాన్య అంశంగా తీసుకొని నిర్ధిష్ట గడువులోగా లక్ష్యం పూర్తి చేయాలని తెలిపారు. మొక్కలు నాటడంతోపాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏకకాలంలో ఈ పనులు జరగాలని ఆదేశించారు. జిల్లాకు నిర్ధేశించిన 25లక్షల 58వేల 317 మొక్కల లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా మంత్రులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ప్రత్యేక అధికారులను సైతం భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి అనుజ్ అగర్వాల్ మాట్లాడుతూ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌కి ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. సైట్, లొకేషన్, నర్సరీల వారిగా కార్యక్రమం పూర్తికి టైం అప్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఓ కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షలో కలెక్టర్ సత్యశారదా దేవి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

వరంగల్ కలెక్టరేట్, జూలై 8: వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సత్య శారదాదేవి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదులుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3434, మొబైల్ నెంబర్ 91545 25936లలో సంప్రదించాలని సూచించారు.

పృథ్వి ఎస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: D.No.1-55, రాజప్రాసాదము.4వ అంతస్తు. బింగ్-I, మసీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-500084,CIN :U67120TG2007PLCO53327
టెలిఫోన్: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301, ఇమెయిల్: co@paras.org.in వెబ్: www.paras.org.in

సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు సీల్డ్ టెండర్లు-సహిత- వేలం కోరుతూ ప్రకటన
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(రూల్ 8(6) నిబంధన చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, **M/s. MSR** మెగా బయో పవర్ లిమిటెడ్ నుండి 30.06.2024నాటికి మొత్తం రూ. 126,84,24,164/- (రూపాయలు నూట ఇరవై ఆరు కోట్ల ఎనభై నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల నూట అరవై నాలుగు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ బకాయిలను మెసర్స్ పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS) నుండి రాబట్టుకొనుటకు దిగువ ఇందులో వివరించిన తేదీ, సమయం, ప్రదేశంలో సీల్డ్ టెండర్లు కమ్ వేలం రూపంలో SARFAESI యాక్ట్ నిబంధనల క్రింద దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తులు ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా, అక్కడ ఏమున్నదో అది మరియు ఏది అక్కడ ఉంటే అదే ప్రాతిపదికన విక్రయించబడతాయి.

స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఐటమ్ నం.1 : రిజర్వు ధర: రూ. 2,25,00,000/- ఐయానా : రూ.22,50,000/-
ఎం.వసంతకు చెందిన, వరంగల్ జిల్లా, హన్మకొండ, సుబేదారి (హంటర్ రోడ్) వద్ద గల 500.55 చ.గజాలు విస్తీర్ణం కలిగిన సర్వే నం. 1005 లో ఖాళీ భూమి ఎంపిఎల్ నం. 1-7-65 (న్యూ), 1/685/1 (పాత). తూర్పు: 15 అ.ల వెడల్పు రోడ్, పశ్చిమం: బిలీకేజ్ బేగం ప్లాట్, ఉత్తరం: అబ్దిదా జహాన్ ఇల్లు, దక్షిణం: రోడ్.

ఐటమ్ నం. 2: రిజర్వు ధర: రూ.3,00,00,000/-, ఐయానా: రూ.30,00,000/-
పి. నర్మదకు చెందిన వరంగల్ జిల్లా, హన్మకొండ, సహకార్ నగర్ వద్ద గల ఎఫ్ఎఫ్: 1609.50 చ.అలు, జిఎఫ్: 2044.50 చ.అ.లు విస్తీర్ణం కలిగిన భవనం మరియు 494 చదరపు గజాలు (247+ 247) విస్తీర్ణం కలిగిన భూమి సర్వే నం. 1000లోని ఇం.నం. 1-9-1141, ప్లాట్ నం. 91 & 92 నివాసిత ఆస్తి. ప్లాట్ నం. 91 సరిహద్దులు 247 చ.గజాలు) - తూర్పు: ప్లాట్ నం. 106, పశ్చిమం: 33 అ.ల రోడ్, ఉత్తరం: ప్లాట్ నం.92, దక్షిణం: ప్లాట్ నం.90, ప్లాట్ నం. 92 సరిహద్దులు: (247 చ.గజాలు) - తూర్పు: నర్సయ్య ప్లాట్ 505 , పశ్చిమం: 33 అ.ల రోడ్, ఉత్తరం: కె. సరోజినికి చెందిన ప్లాట్ నం.93, దక్షిణం: ప్లాట్ నం.91

తాకట్టు రుణభారాలు/లిటిగేషన్లు జాబితా

న్యాయస్థానం పేరు	కేస్ నం		ప్రస్తుత స్థితి
గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్	ట్రాన్స్‌ఫర్ అప్లికేషన్ అనగా	TA 3316/2017	అపరిష్కృతం
	సెక్యూరిటైజేషన్ అప్లికేషన్ అనగా	SA 242/2021	అపరిష్కృతం

అమ్మకం సవివరమైన నియమనిబంధనల కొరకు మెసర్స్ పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా **www.paras.org.in/tenders** లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడగలరు.
షెడ్యూల్ ఆస్తి/లు అమ్మకం దీని ద్వారా నిర్వహిస్తారు షెడ్యూలు ఆస్తుల అమ్మకం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ http://www.bankeautions.com ద్వారా ఆన్‌లైన్ వేలం అమ్మకం ద్వారా నిర్వహించబడును. బిడ్ ఫారం దాఖలుకు ఆఖరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెరుగుదల మొత్తం ఇ-వేలం సమయం దిగువ తెలియజేయబడినవి:

| వేలం తేదీ | ఐట